శ్రీ షణ్ముఖేశ్వరి కేరీర్ గైడెన్స్ సిరీస్

# స్టూడెంట్స్ స్పోకెన్ ఇంగ్లీషు

(సులభ పద్ధతుల్లో ఇంగ్లీష్ మాట్లాడటం)

# Students Spoken English



వి.జి. భవాని B.Tech.,

# విషయ సూచిక


| వ.నెం. | విషయము | పేజీ .నెం. |
| --- | --- | --- |
| 1. | ఇంగ్లీష్ అక్షరములు | 5 |
| 2. | ఇంగ్లీష్‌లో అచ్చులు, హల్లులు - ఉచ్ఛారణ | 8 |
| 3. | భాషాభాగములు | 15 |
| 4. | వాక్యనిర్మాణములు | 83 |
| 5. | వ్రాతలో ముందు స్థలముల గుర్తులు | 88 |
| 6. | వాక్యములను మార్చుట | 91 |
| 7. | సంభాషణలు | 92 |
| 8. | ఆజ్ఞలు - అభ్యర్థనలు | 95 |
| 9. | ఉత్తరములు వ్రాయువిధానం | 100 |

# స్టూడెంట్స్ స్పోకెన్ ఇంగ్లీష్

## ఇంగ్లీషు అక్షరములు

ఇంగ్లీషు అక్షరములు చాలా తక్కువ. అవి 26 మాత్రమే! వీటిని 'అచ్చు అక్షరములు', 'వ్రాత అక్షరములు' అని రెండు విధములుగా పేర్కొన్నారు. ఈ ఒక్కొక్క రకములో పెద్ద అక్షరములు.. అవే చిన్న అక్షరములు ఉంటాయి. కాబట్టి.. ఇంగ్లీషు అక్షరములను నాలుగు రకములుగా చెప్పటము జరుగుతుంది.

### అచ్చు అక్షరములు – పెద్దవి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| A | B | C | D | E | F | G | H | I | J | K |
| ఎ | బి | సి | డి | ఇ | యఫ్ | జి | హెచ్ | ఐ | జె | కె |
| L | M | N | O | P | Q | R | S | T | U | V |
| యల్ | యమ్ | యన్ | ఒ | పి | క్యూ | ఆర్ | ఎస్ | టి | యు | వి |
| W | X | Y | Z | | | | | | | |
| డబ్ల్యు | యక్స్ | వై | జడ్ | | | | | | | |

### అచ్చు అక్షరములు – చిన్నవి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| a | b | c | d | e | f | g | h | i | j | k |
| ఎ | బి | సి | డి | ఇ | యఫ్ | జి | హెచ్ | ఐ | జె | కె |
| l | m | n | o | p | q | r | s | t | u | v |
| యల్ | యమ్ | యన్ | ఒ | పి | క్యూ | ఆర్ | ఎస్ | టి | యు | వి |
| w | x | y | z | | | | | | | |
| డబ్ల్యు | యక్స్ | వై | జడ్ | | | | | | | |

## వ్రాత అక్షరములు - పెద్దవి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| *A* | *B* | *C* | *D* | *E* | *F* | *G* | *H* | *I* | *J* | *K* |
| ఎ | బి | సి | డి | ఇ | యఫ్ | జి | హెచ్ | ఐ | జె | కె |
| *L* | *M* | *N* | *O* | *P* | *Q* | *R* | *S* | *T* | *U* | *V* |
| యల్ | యమ్ | యన్ | ఓ | పి | క్యూ | ఆర్ | ఎస్ | టి | యు | వి |
| *W* | *X* | *Y* | *Z* | | | | | | | |
| డబ్ల్యు | యక్స్ | వై | జడ్ | | | | | | | |

## వ్రాత అక్షరములు - చిన్నవి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| *a* | *b* | *c* | *d* | *e* | *f* | *g* | *h* | *i* | *j* | *k* |
| ఎ | బి | సి | డి | ఇ | యఫ్ | జి | హెచ్ | ఐ | జె | కె |
| *l* | *m* | *n* | *o* | *p* | *q* | *r* | *s* | *t* | *u* | *v* |
| యల్ | యమ్ | యన్ | ఓ | పి | క్యూ | ఆర్ | ఎస్ | టి | యు | వి |
| *w* | *x* | *y* | *z* | | | | | | | |
| డబ్ల్యు | యక్స్ | వై | జడ్ | | | | | | | |

ముందు.... ఈ అక్షరాలను కంఠతా వచ్చేట్టు, నిద్రలో లేపి వ్రాయమన్నా వ్రాయగలిగేట్లు సాధన చేయాలి. అచ్చు అక్షరములు.. ముద్రించబడిన పుస్తకములు, వార్తా పత్రికలు చదవడానికి; వ్రాత అక్షరములు మనము ఇంగ్లీషు వ్రాయడానికి ఉపయోగపడుతున్నాయి. కాబట్టి ... పై నాలుగు రకముల అక్షరములను బాగా నేర్చుకోవాలి.

చక్కని దస్తూరి ఎంతో మందిని ఆకర్షిస్తుంది. చదివే వారికి విపులముగా వేగముగా అర్ధమవుతుంది. కాబట్టి.. ఇంగ్లీష్ గుండ్రంగా వ్రాయడానికి ప్రయత్నించండి. ఇంగ్లీషు బాగా వ్రాయడానికి కొన్ని చిట్కాలున్నాయి. అవేమిటో ఇక్కడ చూడండి.

ఇలా నాలుగు గీతలు గీసుకోండి. ఇంగ్లీషులోని ఏఏ అక్షరాలు ఎన్నిగీతల మధ్య పరిమాణంలో ఉన్నాయో తెలుసుకోండి. అర్థం కాలేదా.. ఇంకా వివరంగా చెపుతున్నా చూడండి!

a, c, e, i, m, n, o, r, s, u, v, w, x, z ఈ అక్షరాలన్నీ రెండు గీతల మధ్యన యిమిడిపోయేవి. అంటే...




b, d, h, k,l,t ఈ అక్షరాలు పై మూడు గీతల మధ్యన యిమిడి ఉండేవి. ఉదా...




g,i,p,q,y ఈ అక్షరములు క్రింది మూడు గీతల మధ్యన యిమిడి ఉండేవి. ఉదా...




f అనే ఒకే ఒక్క అక్షరము మాత్రము నాలుగు గీతల మధ్యన యిముడుతుంది. ఉదా...




ఇలా.. గీతల్లో అక్షరాల పరిమాణము గురించి తెలుసుకున్నారు కదా... ఎన్ని గీతల్లో ఏఏ అక్షరాలు యిముడుతున్నాయనేది బాగా సాధన చేసి గుర్తుంచుకోవాలి. తరువాత నాలుగు గీతల కాపీ పుస్తకం మీద ఇంగ్లీష్ మాటలను, వాక్యాలను వ్రాయటం అలవర్చుకోవాలి. ఈ పదాలు చూడండి.




**రమేష్**




**హైట్**

ఇంగ్లీషులో పెద్ద అక్షరాలు, చిన్న అక్షరాలు అని రెండు రకాలుగా ఉన్నాయి. కదా... వీటిలో పెద్ద అక్షరాలు వాక్య ప్రారంభములోనూ, పేరుల ప్రారంభములోనూ,

నెలలు, వారములు, దినముల పేర్లు కూడా! ఉదా : – April, Sunday మరియు పేర్ల సంక్షిప్త రూపం వ్రాసేటపుడు... అంటే Doctor ని Dr.అన్నపుడు వాడతారు. 'నేను' అంటే I. వచ్చినప్పుడల్లా కూడా పెద్ద అక్షరమే వాడాలి.

ఇంగ్లీషు వ్రాత ప్రాక్టీస్ చేసేపుడు పైన సూచించిన విధముగా పెద్ద అక్షరములను కూడా ఉపయోగించి వ్రాయండి. ఉదా :

*R a m e s h* *B a b y*

ఇక్కడ చూశారుగా, పెద్ద అక్షరాలను ఉపయోగించినపుడు పై మూడు గీతల మధ్యనే యిమిడేటట్లు వ్రాయాలి. ఇవే. .. కాపీ పుస్తకము మీద బాగా సాధన చేయండి.

## ఇంగ్లీషులో అచ్చులు, హల్లులు – ఉచ్ఛారణ

ఇంగ్లీషు భాష మాట్లాడటానికి... 'ఇంగ్లీషు ఉచ్ఛారణ' గురించి తెలుసుకోవటం చాలా అవసరం. 'ఏబీసీడీలు' వచ్చేశాయి కదా.. ఇంగ్లీషు అక్షరాలను కలిపి పలకడమే ఉచ్ఛారణ అనుకోకూడదు. ఇంగ్లీషులో కొన్ని అక్షరాలు రెండు, అంతకన్నా ఎక్కువ శబ్దాలనే పలుకుతాయి. ఇంగ్లీషులో కొన్నిమాటలు మాట ఉచ్ఛారణ ఒక్కటే అయినా అర్థాలు చాలా ఉంటాయి. ఆయా సందర్భాలను బట్టి మాటను అర్థం చేసుకోవాలి.

ఇంగ్లీషులోని మొత్తం 26 అక్షరాలలో 5 అక్షరాలను 'అచ్చులు' గానూ, 19 అక్షరాలను 'హల్లులు' గానూ, 2 అక్షరాలను అచ్చులు, హల్లుల గానూ కూడా వాడుతున్నారు.

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| అచ్చులు (Vowles) | : | A | E | I | O | U | | |
| | | ఎ | ఇ | ఐ | ఒ | యు | | |
| హల్లులు (Consonants) | : | B | C | D | F | G | H | J |
| | | బి | సి | డి | యఫ్ | జి | హెచ్ | జె |
| | | K | L | M | N | O | P | Q |
| | | కె | యల్ | యమ్ | యన్ | ఒ | పి | క్యూ |
| | | R | S | T | V | x | z | |
| | | ఆర్ | యస్ | టి | వి | యక్స్ | జడ్ | |
| | | 'W' | 'y' | | | | | |
| | | డబ్ల్యు | వై | | | | | |

ఈ అక్షరాలను అచ్చులు గానూ, హల్లులు గానూ కూడా వాడటం జరుగుతుంది.

ఇవి పదమునకు ముందు వచ్చిన హల్లులు గానూ, చివర వచ్చిన అచ్చులు గానూ ఉంటున్నాయి.

ఆంగ్లమున A,E,I,O,U లు అచ్చులుగా ముందు తెలుసుకున్నాం కదా! ఇవి స్వతంత్రముగా పలుకబడగలవు.

ఉదా : A= అ,ఆ, E= ఇ,ఈ, I= ఐ, O = ఒ,ఓ, U = యు, యూ

హల్లుల శబ్దాలను ఇక్కడ గమనించండి!

B = బ్, C = స్,క్, D = డ్,ద్, F = ఫ్, G = జ్,గ్, H = హ్, J = జ్, K = క్, L = ల్, M= మ్, N = న్, P = ప్, Q = క్య్,క్వ్, R = ర్, S = స్, T = ట్,త్, V = వ్, W = వ్, X = క్స్, Y = య్, Z = జ్

ఈ హల్లులు అచ్చుల సహాయము లేనిదే పలుకబడలేవు.

ఉదా : K క్ + a ఆ = Ka క

K క్ + e ఇ = Ke కె

K క్ + i ఐ = Ki కి

K క్ + o ఒ = Ko కొ

K క్ + u యు = Ku కు

అచ్చు అక్షరములను, పదములో వాటి ముందు వెనుక నున్న హల్లు అక్షరాల వలన ఉచ్ఛారణ మారుతుంది.

1. 'A' అక్షరానికి నాలుగు విధముల ఉచ్ఛారణుంది. అ, ఆ, ఎ, ఏలుగా 'A' ఉచ్ఛరింపబడుతుంది.

★ General = జనరల్ ఈ పదములో A ‘అ’ గ పలుకుతుంది.

★ Car = కార్. ఈ మాటలో A ‘ఆ’గ పలుకుతుంది.

★ Any = ఎని, ఈ మాటలో A ‘ఎ’ గా పలుకుతుంది.

★ Rat = రేట్, ఈమాటలో A ‘ఏ’ గా పలుకుతుంది.

2. 'E' అక్షరం కూడా నాలుగు రకాలుగా ఉచ్ఛరించబడుతుంది. అవి– ఇ,ఈ,ఎ,ఏ

★ Fear = ఫియర్ ఈ మాటలో E ‘ఇ’ గ పలుకుతుంది.

★ Sea = సీ ఈ మాటలో E ‘ఈ’గ పలుకుతుంది.

★ Get = గెట్, ఈ మాటలో E ‘ఎ’ గా పలుకుతుంది.

★ There = దేర్, ఈమాటలో E ‘ఏ’ గా పలుకుతుంది.

3. 'I' అను అక్షరము ఐ–అ–ఇ లుగా ఉచ్ఛరింపబడుతుంది. అవి ఎలాగో చూద్దాం.

★ Chair = ఛైర్, ఈ మాటలో I ‘ఐ’ గ పలుకుతుంది.

★ First = ఫస్ట్ ఈ మాటలో I ‘అ’ గ పలుకుతుంది.

★ Sit = సిట్, ఈ మాటలో I ‘ఇ’ గ పలుకుతుంది.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Students+Spoken+English

* * *